# <u>పరిశ్రమల వృద్ధి మరియు స్వరూపం</u>

# <u>( Growth and Structure of Industries)</u>

→ ఫ్యాక్టరీ చట్టం – 1948 ప్రకారం,ఉత్పతి రంగంల్ని సంస్థ అయ్యి విద్యుత్ ను ఉపయోగించకుండా 20 మంది కన్నా ఎక్కువ శ్రామికులను, విద్యుత్ ను ఉపయోగిస్తే 20 మంది కన్నా తక్కువ (10– 20 మంది ) శ్రామికులతోను నడిచే సంస్థను ఫ్యాక్టరీ అంటారు.

→ 2006 నుండి ఫ్యాక్టరీ అనే పదానికి బదులుగా **Enterprise (సంస్థ)** అనే పదాన్ని వాడుతున్నారు.

→ 2006 లో ప్రభుత్వం పరిశ్రమలను 5 రకాలుగా వర్గీకరించింది.

| **పరిశ్రమ** | **ఉత్పత్తి రంగంలో స్థిర పెట్టుబడి** | **సేవా రంగంలో స్థిర పెట్టుబడి** |
|---|---|---|
| సూక్ష్మ పరిశ్రమలు | 25లక్షల వరకు | 10 లక్షల వరకు |
| చిన్న తరహా పరిశ్రమలు | 25లక్షలు – 5 కోట్లు | 10 లక్షలు – 2 కోట్లు |
| మధ్య తరహా పరిశ్రమలు | 5 కోట్లు – 10 కోట్లు | 2 కోట్లు - 5 కోట్లు |
| భారీ పరిశ్రమలు | 10 కోట్లు – 100 కోట్లు | 5 కోట్లు - 50 కోట్లు |
| మెగా పరిశ్రమలు | 100 కోట్లు కంటే ఎక్కువ | 50 కోట్లు కంటే ఎక్కువ |

## <u>Mega Projects</u>

1. Mega Project - 500 Cr. లేదా అంతకన్న ఎక్కువ (or) 2000 మందికి ఉపాధి
2. Biotech లో - 50 Cr. పైన (or) 200 మందికి ఉపాధి.
3. Textile - 125 Cr. పైన (or) 2000 మందికి ఉపాధి

➢ **ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి విధానం – 2015 ప్రకారం.**

1. 10 – 500 కోట్లు మధ్య స్థిర పెట్టుబడి గల సంస్థలు భారీ పరిశ్రమలు
2. 500 కోట్లు మరియు అంతకంటే ఎక్కువ స్థిర పెట్టుబడి (లేదా) 2000 లేదా అంతకన్నా ఎక్కువ మందికి ఉపాధిని కల్పించే సంస్థలు మెగా పరిశ్రమలు.

- **ఆంధ్రప్రదేశ్ లో  పారిశ్రామిక అభివృద్ధికి గల అవకాశాలు**

→ భారతదేశంలో అతి పొడవైన తీర రేఖను కలిగిన రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ రెండవది (974కి.మీ)

→ ఆంధ్రప్రదేశ్ లో రాగి నిక్షేపాలు గుంటూరు జిల్లాలోని గుండాల లో ఎక్కువగా విస్తరించి ఉన్నాయి.

→ విశాఖపట్నం జిల్లాలో దొరికే బాక్సైట్ నిల్వలు ప్రపంచంలో కెల్లా పెద్దవి.

→ ఆంధ్రప్రదేశ్ లో  మాంగనీస్ నిల్వలు శ్రీకాకుళం జిల్లాలో ఉక్కువగా విస్తరించి ఉన్నాయి.

→ ఆంధ్రప్రదేశ్ లోని అనంతపురం, కర్నూలు జిల్లాలలో అధిక నాణ్యత గల హెమటైల్(ఇనుము) నిక్షేపాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ లోని YSR కడప జిల్లా ఇనుమును అధికంగా ఉత్పత్తి చేస్తుంది.

→ ఆంధ్రప్రదేశ్ లో ఆకుపచ్చ బంగారం బెల్ట్ రాయలసీమ లోని అన్నీ జిల్లాలు, నెల్లూరు, ప్రకాశం, గుంటూరు జిల్లాలలో విస్తరించి ఉంది.

→ ప్రపంచంలో కెల్లా ప్రసిద్ధి చెందిన ముగ్గురాయి క్షేత్రం కడప జిల్లాలోని మంగంపేట ఆంధ్రప్రదేశ్ లో ముగ్గురాయి నిల్వలు కడప జిల్లాలో అధికంగా ఉన్నాయి.

→ ఆంధ్రప్రదేశ్ లో గ్రాఫైట్ నిల్వలు కృష్ణా జిల్లాలో ఎక్కువగా ఉన్నాయి.

→ ఆంధ్రప్రదేశ్ లో బ్లాక్ గెలాక్సీ, శ్రీకాకుళం బ్లూ వంటి గ్రానైట్ రకాలు ప్రసిద్ధి చెందినవి. చీమకుర్తి బ్లాక్ గెలాక్సీ ప్రపంచంలో అత్యంత మేలైన గ్రానైట్ రకం.

→ ఆంధ్రప్రదేశ్ లో కడప జిల్లాలో తుమ్మలపల్లి యురేనియంకు ప్రసిద్ధి చెందింది.

→ ఆంధ్రప్రదేశ్ లో థోరియంను విశాఖపట్నం జిల్లా అధికంగా ఉత్పత్తి చేస్తుంది. విశాఖపట్నం జిల్లాలోని భీమునిపట్నం థోరియం నిల్వలకు ప్రసిద్ధి చెందింది.

**పారిశ్రామిక కారిడార్లు ( Industrial Corridors)**

**1. చెన్నై – బెంగుళూరు పారిశ్రామిక కారిడార్ (CBIC) :**

→ CBIC–Chennai Bangalore Industrial Corridor.

→ దీనిని పారిశ్రామిక విధాన మరియు ప్రోత్సాహక శాఖ ( DIPP) వారు మరియు జపాన్ ఇంటర్నేషనల్ కో – ఆపరేషన్ ఏజన్సీ ( JICA ) వారు సంయుక్తంగా అభివృద్ధి చేస్తున్నారు.

→ CBIC లో భాగంగా ఆంధ్రప్రదేశ్ లో 3 పారిశ్రామిక నోడ్ లను ఎంపిక చేశారు. అవి

1. కృష్ణాపట్నం ( నెల్లూరు జిల్లా )
2. కలికిరి ( చిత్తూరు జిల్లా )
3. హిందూపూరు ( అనంతపురం జిల్లా )

→ కృష్ణాపట్నం ఓడరేవు సమీపంలో 12,000 హెక్టార్లలో కృష్ణాపట్నం పారిశ్రామిక నోడ్ ను అభివృద్ధి చేస్తున్నారు.

→ CBIC లో భాగంగా 26 ప్రాధాన్యతా ప్రాజెక్టులను చేపట్టారు. వీటిలో 2 ప్రాజెక్టులు ఆంధ్రప్రదేశ్ కి చెందినవి.

1. చిత్తూరు – రేణిగుంట ( NH– 18 యొక్క 4 లైన్ల రహదారి మరియు రేణిగుంట – నాయుడుపేట ( NH– 71 యొక్క 4 లైన్ల రహదారి) (600 కోట్లతో)
2. కర్ణాటక / ఏపి సరిహద్దు – ( చిత్తూరు మీదుగా) –AP తమిళనాడు సరిహద్దు ( NH -4 యొక్క 4 లైన్ల రహదారి) (1214 కోట్లతో)

**2.వైజాగ్ – చెన్నై పారిశ్రామిక కారిడార్ ( VCIC): ( తూర్పు ఆర్థిక కారిడార్ లో భాగం )**

→ ఇది భారత దేశం లోనే మొదటి కోస్టల్ కారిడార్.

→ ఈ కారిడార్ ఆంధ్రప్రదేశ్ లో 9 జిల్లాలలో విస్తరించింది.

→ శ్రీకాకుళం జిల్లాలోని పైడిభీమవరం నుండి చెన్నై వరకు విస్తరించబడుతుంది.

→ దీని విస్తీర్ణం : 1,10,000 చ.కి.మీ ( భారతదేశ భూభాగంలో 3.5 %) (సాగరమాల)

→ ఈ కారిడార్ లో 4 పారిశ్రామిక నోడ్ లను అభివృద్ధి చేస్తున్నారు.

| నోడ్ | క్లస్టర్ | జిల్లా |
|---|---|---|
| 1. విశాఖ పట్నం (మొదటి దశ ) | పైడి భీమవరం | శ్రీకాకుళం |
| | అచ్యుతాపురం | విశాఖ పట్నం |
| | నక్కపల్లె | |
| | భీమునిపట్నం | |
| 2. కాకినాడ | కాకినాడ | తూర్పుగోదావరి |
| 3. శ్రీ కాళహస్తి – ఏర్పేడు (మొదటి దశ ) | శ్రీ కాళహస్తి – ఏర్పేడు | చిత్తూరు |
| | శ్రీ సిటీ | |
| 4. గన్నవరం – కంకిపాడు | గన్నవరం | కృష్ణా |
| | కంకిపాడు | |

→ ఈ పారిశ్రామిక కారిడార్ లో లక్ష కోట్లు పెట్టుబడులు వచ్చి, 110 లక్షల మందికి ఉపాధి కలుగుతుందని అంచనా. అదే విధంగా దేశ GDP లో కారిడార్ నుండి 5% ఉంటుందని అంచనా.

→ ఈ ప్రాజెక్టుకు ఆసియా అభివృద్ధి బ్యాంకు (ADB) ఆర్థిక సహాయం చేయనుంది.

**జాతీయ పెట్టుబడి మరియు తయారీ మండలాలు (NIMZ)**

→ NIMZ–National Investment and Manufacturing Zones.

→ ఆంధ్రప్రదేశ్లో మొత్తం 2 నిమ్జ్ లను ఏర్పటూ చేస్తున్నారు. అవి

1. మాలకొండ ( ప్రకాశం జిల్లా )
2. వాల్మీకి పురం ( చిత్తూరు జిల్లా )

→ భారత దేశంలో మొదటిగా ఏర్పాటు చేస్తున్న నిమ్జ్ గల ప్రదేశం – మాలకొండ.

→ మాలకొండ ప్రాంతం ప్రకాశం జిల్లాలోని పామూరు మరియు పెద్దచర్లపల్లి మండలాలలో ఉంది.

**శ్రీ సిటీ – పారిశ్రామిక ప్రాంతం**

→ దీని విస్తీర్ణం : 100 చ.కి.మీ.

→ ఇది ఆంధ్రప్రదేశ్ లోని చిత్తూరు జిల్లాలో ఎక్కువ ప్రాంతంలోనూ, నెల్లూరు జిల్లాలో కొంత ప్రాంతంలో విస్తరించి ఉంది.

**పారిశ్రామిక అబివృద్ధి – వికేంద్రీకారణ**

**ELCINA– రాగమయూరి ఎలక్ట్రానిక్స్ పార్కు**

→ ELCINA-Electronic Industries Association of India.

→ ఆంధ్రప్రదేశ్ లో అంతర్జాతీయ పారిశ్రామిక పార్క్ ను నిర్మిస్తున్న ప్రదేశం – దొనకొండ (ప్రకాశం)

→ ఆంధ్రప్రదేశ్ లో అంతర్జాతీయ తోళ్ళ పరిశ్రమను ఏర్పాటు చేస్తున్న ప్రదేశం – కొత్తపట్నం సెజ్ (నెల్లూరు జిల్లా )

→ ఆంధ్రప్రదేశ్ లో సుగంధ ద్రవ్యాల పార్క్ గల ప్రదేశం – వంకాయలపాడు ( గూంటూరు జిల్లా )

→ భారతదేశంలోనే తొలి డ్రెడ్జింగ్ హార్బర్ ను నిర్మిస్తున్న ప్రదేశం– అంతర్వేది(తూర్పుగోదావరి జిల్లా)

→ భారత దేశంలో ఏర్పాటు చేస్తున్న మొట్టమొదటి మెడ్ టెక్ జోన్ గల ప్రదేశం – నడుపూరు (పెద గంట్యాడ మండలం, విశాఖపట్నం జిల్లా )

→ AMTZ– ఆంధ్రప్రదేశ్ మెడికల్ టెక్నాలజీ జోన్

→ పరిశ్రమలశాఖ రాష్ట్ర కార్యాలయం నిర్మిస్తున్న ప్రదేశం–గొల్లపూడి(విజయవాడ సమీపంలో ఉంది)

→ ఆంధ్రప్రదేశ్ లో భారీ మరియు మెగా పరిశ్రమలు అధికంగా, అత్యల్పంగా గల జిల్లా :(2018-19 సర్వే ప్రకారం)

| అత్యధికం | అత్యల్పం |
|---|---|
| 1. విశాఖపట్నం (40) | 1. శ్రీకాకుళం (5) |
| 2. చిత్తూరు (38) | 2. విజయనగరం (9) |
| 3. నెల్లూరు (32) | 3. కర్నూలు, గుంటూరు (-10) |

→ ఆంధ్రప్రదేశ్ లో భారీ మరియు మెగా పరిశ్రమల యొక్క పెట్టుబడి అధికంగా, అత్యల్పంగా గల జిల్లాలు :

| అత్యధికం | అత్యల్పం |
|---|---|
| 1. నెల్లూరు | 1. విజయనగరం |
| 2. విశాఖపట్నం | |
| 3. గుంటూరు | |

→ఆంధ్రప్రదేశ్ లో భారీ మరియు మెగా పరిశ్రమలలో ఉద్యోగుల సంఖ్య అధికంగా, అత్యల్పంగా గల జిల్లాలు :

| అత్యధికం | అత్యల్పం |
|---|---|
| 1. విశాఖపట్నం | 1. కర్నూలు |
| 2. చిత్తూరు | 2. కడప |
| 3. అనంతపురం | |

## పరిశ్రమల వార్షిక సర్వే
## (Annual Survey of Industries)

→ భారతదేశంలో తయారీ రంగంలో ( సంఘటిత రంగం ) గల పరిశ్రమల గణాంకాలను తెలుసుకోవడానికి ప్రధాన ఆధారం పరిశ్రమల వార్షిక సర్వే. ఈ సర్వేను ప్రభుత్వ గణాంకాలు మరియు పథకాల అమలు మంత్రిత్వ శాఖ ( Ministry of Statistics and Progrmme implementation) వారు నిర్వహిస్తారు.

→ ఈ సర్వేలో ఫ్యాక్టరీలకు సంబంధించిన గణాంకాలను తయారు చేస్తారు. ఫ్యాక్టరీలు, ఉపాధి తీరు, మూలధనం, సవరూపం, రుణాలు, తయారీ వంటి వివరాలకు తెలుసుకోవచ్చు.

→ పరిశ్రమల వార్షిక సర్వేను మొదటిసారిగా 1959 లో నిర్వహించారు. 2015 – 16 గణాంకాలు అందుబాటులో ఉన్నాయి.

**<u>పరిశ్రమల వార్షిక సర్వే : 2016 -17 :</u>**

→ 2015-16 లో – 12864 రిజిష్టర్ అయ్యాయి.

→ 2016-17 లో – 13084 రిజిష్టర్ అయ్యాయి

+ve growth - 1.71%

→ 2016-17 లో – 5.64 ల|| ఉపాధి ఏర్పడింది. గతం కన్నా 8.45 % ఎక్కువ.

- 2016-17 లో ASI ప్రకారం స్థూల విలువ జోడింపు - 8.76 % రుణాత్మక విలువ కలిగి ఉంది. నికర విలువ – 16.31%.
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 39 State Level Public Enterprises ఉన్నాయి. వీటి మొత్తం పెట్టుబడి – 32120.26 Cr.
- TOP – 5 -
  1. APGENCO
  2. APSHCL
  3. APSFC
  4. AP TRANSCO
  5. APMDC

  } 83.77 % మూలధనం ఈ 5 PSU లలోనే ఉన్నది

  టర్నోవర్ 39 SLPE - 57083.80 Cr.

  అందులో TOP 5 వి - 66.42 %
- 39 లో 25 PSU లు – 1392 Cr. లాభం అందించాయి.

  అందులో
  1. APEPDCL - 471.86 cr.
  2. APMDC - 364.89 Cr.
  3. APGENCO - 207 Cr.
  4. APFDC - 129 Cr.
  5. AP TRANSCO - 85 Cr. లాభం అందించాయి.

  వీటి విలువ మొత్తం లాభంలో 90 % ( 1250 Cr.)

## పారిశ్రామిక ఉత్పత్తి సూచీ

## Index of Industrial Production

→ పారిశ్రామిక వృద్ధిని కొలవడానికి పారిశ్రామిక ఉత్పత్తి సూచీ (IIP) అనేది ఒక సరైన కొలబద్ద.

→ GSDPలో పారిశ్రామిక రంగ వాటాను అంచనా వేయడం దీని ప్రధాన ఉద్దేశ్యం.

→ ఒక నిర్ధిష్ట కాలంలో పారిశ్రామిక రంగ భౌతిక ఉత్పత్తిలో వచ్చిన సాపేక్ష మార్పులను ఇది సూచిస్తుంది.

→ ఈ సూచీని పారిశ్రామిక రంగంలోని తయారీ, మైనింగ్ మరియు త్రవ్వకామ్, విద్యుత్ యూనిట్ ల నుండి సమాచారాన్ని సేకరించి ప్రతి నెలకు ఒకసారి ఆర్థిక మరియు గణాంక శాఖ తయారు చేస్తుంది .

→ ఆంధ్రప్రదేశ్ లో ఈ సూచీని 2011– 12 ఆధార సంవత్సరంగా ఈ వివరాలు లెక్కిస్తున్నారు.

→ పారిశ్రామిక ఉత్పత్తి సూచిక మొత్తం విలువ – 1000

→ IIP Group - భారం

| | | |
|---|---|---|
| మైనింగ్ & క్వారియింగ్ | - | 194.03 |
| తయారీ రంగం | - | 629.00 |
| విద్యుత్ | - | 176.67 |
| | | 1000.00 |

IIP – General Index – 1000

2018-19 లో దీని వృద్ధి రేటు – 6.63%

→ ఆంధ్రప్రదేశ్ నుంచి పారిశ్రామిక ఉత్పత్తుల ఎగుమతుల విలువ – 98983.95 Cr.(2018-19)

ఎక్కువ – 1. Drugs & Pharma (24537 Cr.)

2. Engineering Goods ( 19554 Cr.)

అతి తక్కువ Software – 574 Cr.

→ పారిశ్రామిక ఉత్పత్తి సూచీ ప్రకారం, 2018 -19 లో పారిశ్రామిక వృద్ధి రేటు : 6.63%

అత్యధిక వృద్ధి రేటు – Computers, Electronic, Optical ల తయారీ (255 % వృద్ధి రేటు)

అత్యల్ప వృద్ధి రేటు – రవాణా రంగం పరికరాల తయారీ ( 59.40 %).

→ పారిశ్రామిక ఉత్పత్తి సూచీలో ప్రధాన వెయిటేజీ పరిశ్రమల గ్రూపు మరియు ఆ గ్రూపు వృద్ధి రేట్లు :

| **పరిశ్రమల గ్రూపు** | **వెయిటేజీ** | **వృద్ధిరేటు** |
|---|---|---|
| తయారీ రంగం | 629 | 7.25 % |
| గనులు & త్రవ్వకాలు | 194.3 | 3.83% |
| విద్యుత్ | 176.7 | 6.68% |